

పతిగారబం సతికానందం

నటీనటులు

నటశేఖర శివాజీగణేశన్, S. V. రంగారావు, రమణాచలం,
జానకి, పండరీబాయి, సంధ్య, మాలిని,
T. R. రామచంద్రన్, T. K. రామచంద్రన్,
సహస్రనామం, పట్టు అయ్యర్ మొ॥

కథ : **దేవప్రియ** * మాటలు-పాటలు : **అనిశెట్టి**

సంగీతం : **S. రాజేశ్వరరావు**

నేపథ్యగాయకులు :

పి. బి. శ్రీనివాసన్, పి. నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం
రఘు, పి. లీల, కె. రాణి, కోమల.

టెక్నిషియన్సు

మేకప్: ముకుందరావు, పీతాంబరం, మాణిక్యం
స్టిల్స్: వైది కర్నాటిక్ స్టూడియో
పబ్లిసిటీ: స్టూడియో సరాగం
కళ: రాజగోపాల్
స్టూడియో: గోల్డెన్
ప్రాసెసింగ్: పి. కృష్ణన్
కెమెరా: వి. రామమూర్తి
సౌండ్: టి. మోహనసుందరం
ఎడిటింగ్: యం. సుందరం

అసిస్టెంట్సు : దర్శకత్వం - కె. యస్. రామారావు, కెమెరా - పి. కృష్ణన్, సౌండు - లక్ష్మణ్, ఎడిటింగు - డి. ధనరాజ్.

నిర్మాత : **సి. కె. సి.**

దర్శకత్వం : **K. J. మహదేవన్**

కథా సంగ్రహం

మహాలక్ష్మి నవ యువతి, వినయశీలి, పవిత్రమూర్తి. బ్యాంకు మానేజరుగా ఉన్న ఆమె తండ్రి ఆమెను ఎంతో ఆప్యాయంగా పెంచి పెద్దదాన్ని చేశాడు. ఆమె కాలేజీలో చదువుతూండగా ఆమెను రఘు అనే ఒక యువకుడు ప్రేమించాడు. ఒకరోజు హఠాత్తుగా బ్యాంకులో నుండి డబ్బుపోయి ఆ నేరం మహాలక్ష్మి తండ్రిమీద పడే ప్రమాదం వస్తుంది. ఆ బ్యాంకులో లక్ష రూపాయల పైకం దాచి ఉంచిన సదాశివం అనే ప్రఖ్యాత వకీలు తన డబ్బు వెంటనే తిరిగి ఇవ్వకపోతే ఆతన్ని పోలీసులకు కప్పగిస్తాననీ, అది వీలు కాకపోతే మహాలక్ష్మిని తనకిచ్చి పెండ్లి చేయవలసినదిగా కోరుతాడు. అది అతనికి రెండవ పెండ్లి కావడంవలన మహాలక్ష్మి జీవితం పాడుచెయ్యడం ఇష్టంలేక తండ్రి బాధపడుతూండగా, మహాలక్ష్మి ఆ విషయం గ్రహించి, తండ్రి క్షేమం ఆశించి, సదాశివాన్ని పెండ్లి చేసుకోడాని కంగీకరిస్తుంది.

పెండ్లినాడు, విచారంతో మంచమెక్కిన మహాలక్ష్మి తండ్రిని, రఘు వచ్చి గట్టిగా నిందిస్తాడు. తండ్రి ఆవేదనతో మరణిస్తాడు.

సదాశివం, మహాలక్ష్మి ఎంతో అన్యోన్యంగా కాపురం చేస్తుంటారు. వారియింట్లో సదాశివం మేనల్లుడు ప్రేమయ్య అనే ఒక మూర్ఖుడు బహదూర్ అనే ఒక రౌడీతో స్నేహంచేసి మాటిమాటికీ యింట్లోనుంచి డబ్బు తీసుకుపోయి అతని కిస్తుంటాడు. మహాలక్ష్మి ప్రేమయ్యకు నీతులు చెప్తూండడంవలన, బహదూర్ ఆమె నేదో విధంగా ఆ యింట్లోనుంచి వెళ్ళగొట్టించాలని ఎత్తు వేస్తాడు. మహాలక్ష్మి తన యనుంగుబిడ్డ కృష్ణుని జన్మనోత్సవం జరిపే సమయంలో, రఘూ అక్కడికి వచ్చేటట్లుచేసి, వారిద్దరూ మాట్లాడుతూండగా ఒక ఫోటోతీసి బహదూర్ రహస్యంగా దానిని సదాశివంకంట పడేటట్లు చేస్తాడు. ఆమెకూ రఘూకూ మధ్య ప్రేమకలాపాలు సాగుతున్నాయనే అనుమానం కలిగి, సదాశివం ఆమెను బైటకి వెళ్లగొడతాడు. ఆమె బిడ్డతో నానా అవస్థలూ పడుతూ రైలులో వెడుతున్న సందర్భంలో, బిడ్డ పాలకోసం స్టేషనే ప్రక్కకు పోతుంది. అప్పుడు ఆమె నగలు దొంగిలించే ఉద్దేశ్యంతో కొందరు దొంగలు ఆమెను కర్రతో కొట్టగా మూర్ఛిల్లుతుంది. రైలులో ఒంటరిగా ఏడుస్తున్న బిడ్డను మాధవయ్య, పంకజం అనే దంపతులు తీసుకుపోయి పెంచుకుంటారు.

మహాలక్ష్మి తన కృష్ణకోసం ఏడుస్తూ పిచ్చిదైపోతే, ఆమె నొక ఉదారుడైన వైద్యుడు తన ఆస్పత్రిలో చేర్చుకుంటాడు. ఆమెను వ్యాధి

నయంచేసి, తన బంధువుల ఇంటిలో విజయ అనే అమ్మాయికి పరిచర్య చెయ్యడానికి పంపుతాడు.

విజయ తల్లిదండ్రులు కృష్ణ పెంపుడు తల్లిదండ్రులకు ఆప్తమిత్రులు. మాధవయ్య కృష్ణను ఇంగ్లండు పంపించగా అతడు బారిష్టరై తిరిగివస్తాడు. విజయ, కృష్ణలు ఒకరినొకరు ప్రేమించుకుంటూరు. పంకజం ఇంటిలోని ఉగ్గుగిన్నె మొదలయిన వస్తువులు చూసి అవి ఒకనాడు తాను కృష్ణకోసం ఉపయోగించినవేనని గ్రహించి, కృష్ణ తన బిడ్డేఅని మహాలక్ష్మి గ్రహిస్తుంది. కాని ఆ సత్యాన్ని బయటపెట్టడం తన బిడ్డకూ, భర్తకూ గౌరవప్రదం కాదని మనస్సులోనే మథన పడుతుంది.

ఆ ఊరిలో ఒక గాయకుడు కవియైన రవిచంద్రునిచే ఆకర్షింపబడి విజయ కొన్ని ఉత్తరాలు వ్రాస్తుంది. వారిద్దరిమధ్య జరిగే సంఘటనలు గమనించి మహాలక్ష్మి రవిచంద్రునికీ, విజయకూ బుద్ధి చెపుతుంది.

సదాశివం తాను మహాలక్ష్మిని అన్యాయంగా అనుమానించి వెళ్ళగొట్టానని తెలుసుకుని ఎంతో బాధపడతాడు. దానికి కారణభూతులయిన ప్రేమయ్య, బహదూర్లను వెళ్ళగొడతాడు. వారిద్దరూ ఒక పత్రిక నడుపుతూ ఉత్తములపై అపనిందలు ప్రకటించి, వారివద్ద డబ్బుగుంజడం వృత్తిగా పెట్టుకుంటారు. బహదూర్ విజయ వ్రాసిన ఉత్తరాలను చేజిక్కించుకొని వాటిని ప్రకటిస్తానని బెదిరిస్తాడు. మహాలక్ష్మి ఆ విషయం గ్రహించి అతనివద్దకు వెళ్ళి అడిగితే, ఇరువైవేల రూపాయలు లంచం ఇస్తే మానివేస్తానని బహదూర్ చెప్తాడు. ప్రేమయ్య తాను మహాలక్ష్మికే అపకారం చేయుచున్నానని గ్రహించి మనసు మార్చుకుంటాడు. అక్కడ జరిగిన సంఘర్షణలో బహదూర్ తన చేతిలో ఉన్న బాకువల్ల తానే మరణిస్తాడు. ఆ హత్యానేరం మహాలక్ష్మిపై పడుతుంది.

మహాలక్ష్మి కేసు విచారణలో ఆమె కొడుకు కృష్ణే ఇప్పుడామె తరపు వకీలు. ఆమె భర్తే జడ్జి. మహాలక్ష్మి తన జీవితగాథను వెల్లడిస్తే ఆమె పతి గౌరవానికే కళంకం వస్తుంది. అందుచేత ఆమె తనపేరు మాలతి అనీ, తానే ఆ హత్య చేశానని ప్రకటిస్తుంది.

ఆ మహాలక్ష్మిమీద అభాండం ఎలా తొలగిపోతుంది? భార్యా, భర్త, బిడ్డ ఎలా కలుస్తారు?

ఆ ఉత్తమురాలి పవిత్రగాథ మీరే తెరపై చూడండి.

ఆనందించండి!

★ పాటలు ★

కూర్పు : అనిశెట్టి. పాడినవారు పి. లీల.

ఎంత ఆనందం!
నా మది ఈనాడు అరుణోదయం తోచె
ఎంత ఆనందం!
ఇలపై మధుర ప్రేమయెలే బ్రతుకుసారం,
బ్రతుకు సారం!
యౌవనమ్మే వలపు తీరం!
ఏ ప్రణయమ్ములో మనసున పొంగేను!
కలగ నేలో మేను!
నా మదికే ఎంత ఆనందం!
స్వేచ్ఛగా సాగారే!
లోకంలో కలతలనే మరచి
స్వేచ్ఛగా సాగరే!
భువి విశాలపంజరమే యౌతే,
మనసే విహంగమై సాగులే
మీరే—
స్వేచ్ఛగా సాగరే!
ఈ నవయౌవనమ్మే స్వర్గమెగాదా!

కూర్పు : అనిశెట్టి. నృత్యగీతం. పాడినవారు: రాణి.

సుఖం! సుఖం! సుఖం!

ప: సుఖం వలపులో పొందు!
యౌవనమ్మే తీయని విందూ!
మనస్సుకే వికాసమే
అనంత విలాసమే

పూచిన యౌవనపరువం,
మురిపించెడి యౌవనపరువం,
అదిపించును మనసుల విరహం!
కోరస్:- అది పించును మనసుల విరహం!
అందం అది ఒక గాలం, చెలి
అందం అది ఒక గాలం.
కోరస్:- ఎదలను జ్వలించు తాపం!
కోరస్:- ఎదలను జ్వలించు తాపం!
సుఖం వలపులో పొందు॥
మగువల మురిపెం గాంచినాపడుచు
మదిలో విరియును-
కోరస్:- స్నేహం
ముద్దుగా వనితయే
నవ్వి నా మదిని
మైకం నింపును.
కోరస్:- మోహం
ప్రణయం జనించు హృదయం కలంచు
పడతులమై ఇల చరిస్తాం!
నవయువకుల మనముల మధిస్తాం!
సుఖంవలపులో పొందు!
యౌవనమ్మే తీయని విందు!
సుఖం! సుఖం! సుఖం!

మార్పు : ఆనిశెట్టి. పాడినవారు: ఏ. పి. కోమల

పతిగౌరవమే సతికానందమ్మే
సంసారమునే స్వర్గముచేసే

జగతియందు ప్రఖ్యాతిని గాంచే
పతిగౌరవమే సతికానందం!

చ 1:- అనురాగములూ ఆప్యాయతలూ
అవే కాపురమున కాధారములూ
అనుమానములూ ఆవేదనలూ
ఐక్యత కవియే శత్రువులు!

చ 2:- తలలు పండినా కాపురమందూ
వెలసే సౌఖ్యం కన్నుల విందూ!
కలసిన మనసుల విరిసే రాగం
ఇలలో సాటి ఎరుగని భోగం!

చ 3:- ముద్దుల గులికే చక్కని పిల్లలు
ముచ్చటయైనా చల్లని ఇల్లూ
ఆనందమ్ముల కిదియే నిలయం
అవని మానవుల కదియే హృదయం!

చ 4:- అనుమానములే ఎదలో రగిలిన
దాంపత్యమునే ఆహుతిగొనిన
జీవితమే ఒక తీరని శోకం
స్వగృహమే ఒక కఠోర నరకం!

కూర్పు : ఆకిశెట్టి. పాడినవారు ఏ. పి. కోమల వగైరాలు.

పురుషుడు:- ఓ బొజ్జగణపతీ! ఉండ్రాళ్లుపోసెదమూ!
ఓ దేవి సరస్వతీ! నీకాళ్లు మొక్కెదము
సకలదేవతలారా! మమ్ముదీవించరండి.
మాకీర్తి మాభుక్తి మీ ప్రసాదమ్మేనా
పురుషుడు:- వచ్చేరు! వచ్చేరు! వేగ వెంచేసేరు!
జగమంత బిడ్డలుగా ఖేదించిపోయేరు!

స్త్రీ:- ఎవడెంత పూజ్యుడైన
ఇంద్రుడైన చంద్రుడైన
తనకాళ్ళు పట్టుకొని
తధికిణతోం పాడించును-

పురుషుడు:- రాజాధి రాజు వెడలే, కంసమహా
రాజాధిరాజు వెడలే!
ఆ దేశదేశములు తన్నుచూచి కంపించగ
ధీరవీర శూరుడైన చక్రవర్తి
కంసమహా-

కోరస్:- రాజాధిరాజు వెడలె! కంస మహా
రాజాధిరాజు వెడలె!

పురుషుడు:- తందాననా, తందననా, తందననా ... ...

కోరస్:- తందాననా, తందననా, తందననా ... ...

కంసుడు:- నాచెల్లి ఈనాడు ఒక పాపను ప్రసవించు
ఆ శిశువే నాకు శత్రువే అనిపించు
పూర్వం నారదముని నాతో యీరీతిపల్క-
పాపలు జనించినంతనే స్వర్గమున కంపితిని!
విధినే శాసిస్తామురా!
భువినేలు కంసమహారాజును నే ప్రభువును.
విధినే శాసిస్తామురా!

పురుషుడు:- ఈవిధముగా శిశువు ఏడ్చిన ధ్వని విని-

స్త్రీ:- ఊ

పురుషుడు:- తోక తొక్కిన త్రాచులా పాములా ఎగిరి

స్త్రీ:- ఓహో!

పురుషుడు:- కంసమహారాజు వెళ్ళెను.

స్త్రీ:- [illegible]

పురుషుడు:- చెరసాలకు వెళ్ళెను.

స్త్రీ:- ఎందుకు!

పురుషుడు:- తన చెల్లెలు ప్రసవించిన
చిన్నవాణ్ణి చంపడానికి వెళ్ళెను.
కంసుడు వెళ్ళెను, చెరకు వెళ్ళెను.

కంసుడు:- కెవ్వు కెవ్వుమన ఏడ్చెనె-బిడ్డ
కొరకే ఈ మహారాజు వచ్చెనే!

దేవకి:- పసివారి నందరినీ-
పసివారి నందరినీ బలియిస్తి మన్నా- ఈ
పసివానికైనా నీవు ప్రాణముంచలేవా!
అన్నా! అన్నా! అన్నా!

కంసుడు:- విషసర్పం నీ శిశువు - నేడు
విడిచిన నాప్రాణం తీయును నిశ్చయం
విషసర్పం నీ శిశువు.
ఇవ్వరా శిశువు నివ్వరా:

వసుదేవుడు:- శిశుహత్య దుర్భరమా
పాతకం బావా!
సింహమ్ము చిట్టెలుకను
చంపుట పాడియా'

కంసుడు:- పసిబిడ్డ ప్రాణాలు విడుచువరకు మేం
బిడ్డ నొదలమని ఈ మా ప్రతిజ్ఞ.

దేవకి:- అన్నా!
అన్నా! నను కరుణించు
నీ కిదియే నమస్కారం:
అన్నా! నను కరుణించు!
చిన్నారి నా పాప

జీవమ్మునలే నిల్పు:
నా జీవితమును నీకు అర్పించుకొందును! అన్నా!

కూర్పు : అనిశెట్టి. పాడినవారు: రాణి, పి. నాగేశ్వరరావు.

ఆశ:- వదరకుమోయ్ - ఓయ్ - వదరకుమోయ్! ఓయ్!-
కులుకులకు పలుకులకు ఆశపడకు చిన్నయ్యా!
అల్లరి మావయ్యా! నీవెంట రానుపోవయ్యా!

భూపతి:- బెదరకమ్మాయ్ - ఏయ్ - బెదరకమ్మాయ్ ఓయ్-
నీ పలుకే పానకమూ కులుకే తీపిమిఠాయి!
జంట కావాలి! నావెంట నీవు రావాలి!

ఆశ:- తుంటరిలా పేలకుమోయ్.

భూపతి:- పేలలేదే!

ఆశ:- తుంటరిలా పేలకుమోయ్!
మేం దుష్టులకు దూరముగా
తొలగిపోదుమోయ్ !

భూపతి:- విడువమన్నా విడువ నమ్మాయ్ !
నీ చకచకలూ పకపకలూ
వదలిపెట్టమ్మాయ్!

ఆశ:- మగువంటే మగువంటే నగుబాటా!
ఈ మగవారు తలుచుకుంటే తప్పదులే తంటా!

భూపతి:- వినలేదా అమ్మాయీ!
ఈ మగవాడు మగువలకు బానిసేగాదా!

ఆశ:- వదరకుమోయ్!

భూపతి:- బెదరకమ్మాయ్!

—: రవిపాట :—

కూర్పు : అనిశెట్టి. పాడినవారు పి. బి. శ్రీనివాసన్.

నవరాగమ్మేదో నాలో అంకురించెనో!
నీ అందం అమృతాసవమ్మై చింద
తన్మయమాన్మమూ ఓ దేవి
తన్మయమాన్మదూ! ॥పల్లవి॥

సుకుమారమ్మైన కవిహృదయం-సౌందర్యదేవి నిలయములే,
మురిపించు కవుల భావనలే-వలపించు నట్టి భామలులే!
కవిత్వమ్మేకా విలాసములే-కవిబ్రతుకే విషాదములే! ॥పల్లవి॥

కమనీయమ్మైన కవిచూపులే - గగనాన వెల్గు దీపాలే
కవిగుండె లోని స్వప్నాలే-ఇలలోన వెలయు స్వర్గాలే
కవిజీవం అనిత్యములే- కావ్యమ్మే ఇల యదార్థములే!

—: రవిపాట :—

కూర్పు : అనిశెట్టి. పాడినవారు పి. బి. శ్రీనివాసన్

ఆకాశమందే నీవుందువేమో,
నాచెంతకే వేగరావో, రావో!
విరహాలు మించె మనసే తపించే
మోహించ రావో ఓ జాబిలీ! ॥ఆకాశ॥
నీ అందమంతా ఎనలేనివింత
ఆనందమే జగమంతా,
హృదయాలు పొంగె
నవశోభ నీదే
నీవున్నతావే స్వర్గమ్మేలే!
ఆకాశమందే...

హూర్వు : ఆని శెట్టి. పాడినవారు రాణి, రాజా.

కృష్ణ:- మురిపించు ప్రియరాణీ
మృదువైన మంజువాణీ!
ముద్దుల గులికే మల్లెలకన్నా
చక్కని విజయా నీవేగదా!

విజయ:- నన్ను వలపింతువేలా! నన్ను మురిపింతువేలా
ఆశలు పెంచి మనసు మధించు మాయలకృష్ణా నీవేకదా!

కృష్ణ:- నిన్నే అనుక్షణమూ
విజయ:- ఓ హో హో
కృష్ణ:- కలలో పలవరింతు
విజయ:- ఓ హో హో
కృష్ణ:- నీవింతయైన సోయగమంతా
దాచుకోందు నాదు చెంత!
నారాణీ ప్రేమించవేలా! ॥పల్లవి॥

విజయ:- హృదయ నీదు చూపే ఓ హో హో
కలచీ ఊయలూగే ఓ హో హో
ఆశలువిరిసే అమృత క్షణమే
మోహనమ్మునీదు ప్రేమ
భువినేడు ఆనంద స్వర్గం! ॥పల్లవి॥

కృష్ణ:- లేత జీవితాల - వెలిగే విరహజ్వాల
విజయ:- తేనెలు కురిసే నీ చెలిపాటే-నీలో అమృతాలు నింపు
ఇద్దరు:- దివ్యామృతం ప్రణయగానం!

—ఉదయశ్రీ రిలీజ్.